


ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్య సేవలు


ప్రజాపక్షం

జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

గురువారం | 12 మార్చి, 2026 | పేజీలు : 07


# బలమైన ఆయుధాలు

## మహిళా సాధికారతకు విద్య, ఆత్మవిశ్వాసమే

### సనాతన ధర్మము పేరుతో మహిళల హక్కులను హరించే ప్రయత్నం :ఎమ్మెల్సీ సత్యం



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** మహిళలు విద్యతో పాటు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకుంటే సమాజంలోని అన్ని రంగాల్లో ముందంజలో నిలుస్తారని ఆయన అన్నారు. దేశాభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం పేర్కొన్నారు.స్టేట్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ (ఎస్‌టియు) నల్లగొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని సంఘ భవనంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.. మహిళలు లేనిది ఏ పోరాటం జరగలేదు విజయం సాధించాలేదు అన్నారు. సనాతన ధర్మం పేరుతో మహిళలను ఓటింటికే పరిమితం చేయడం తోపాటు వారి హక్కులను హరించే ప్రయత్నం జరుగుతుంది దీనిపై మహిళలు సంఘటీతంగా పోరాడాలని పిలుపునిచ్చారు.మహిళ దినోత్సవం పండుగ కాదు హక్కుల దినం గాజరుపుకోవాలన్నారు. భారతదేశంలో మహిళలు చదువుకునే అవకాశం లేకున్నా భర్త మహాత్మ జ్యోతిరావు పూలే సహకారంతో సావిత్రి బాయి పూలే విద్యను నేర్చుకొని దేశానికి చదువుల తల్లీగా నిలిచిందని ఆమె స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు.మహిళల హక్కుల కోసం సిపిఐ పార్టీ నిరంతరం పోరాటాలు నిర్వహిస్తుందని అదేవింగా శాసనమండలిలో మహిళా సమస్యలపై తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు కుటుంబానికి మాత్రమే కాకుండా సమాజ అభివృద్ధికి కూడా ముఖ్యమైన ఆధారంగా నిలుస్తున్నారని అన్నారు. నేటి కాలంలో మహిళలు విద్య, ఉద్యోగాలు, రాజకీయాలు,సామాజిక రంగాల్లో ప్రతిభ చాటుతూ ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు.ఈకార్యక్రమంకు మహిళ ఉపాధ్యక్షురాలు జి.ఉదయరాణి అధ్యక్షతన జరిగింది.కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి సోషల్ మీడియా ఇన్ఫ్లూయెన్సర్ ఏచూరి శైలజ,ఎంఈఓ కత్తుల అరుంధతి,కస్తూరి ఫౌండేషన్ వైస్ చైర్మన్ నివేదిత,జిల్లా అధ్యక్షుడు డాక్టర్ తందు భాను ప్రకాష్, ప్రధాన కార్యదర్శి మురారి శెట్టి రమేష్,పూర్వ అధ్యక్షుడు కొనకంచి వీరరాఘవులు, అసోసియేట్ అధ్యక్షుడు కె. దత్తేశ్వర్, ఎస్.కే. సమీన్, ప్రమీల, శ్రీలత, రేణుక, బి. రేణుకాదేవి, వీరనారాయణ,కె. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.అనంతరం వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన మహిళా ప్రజాప్రతినిధులు,ఉపాధ్యాయినులు,మహిళలను ఘనంగా సన్మానించారు.

# లక్ష్యం ఉంటేనే విజయం తధ్యం

### కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



**ప్రజాపక్షం/సూర్యాపేట రూరల్ :** లక్ష్యం ఉంటేనే విజయం తథ్యమని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ విద్యార్థులకు ప్రేరణ కలిగించారు. జిల్లాలోని సూర్యాపేట మండలం రామన్నగూడెం గ్రామ పంచాయితీ పరిధిలో గల ప్రైమరీ పాఠశాలను జిల్లా కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా సందర్శించి, పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పాఠశాల నిర్వహణను పరిశీలించారు. తరగతి గదుల్లో జరుగుతున్న బోధన విధానాన్ని గమనించి, అభిరామ్, నాగశ్రీ, లాస్య, శివకుమార్, శృతి వంటి విద్యార్థులను పాఠ్యాంశాలపై ప్రశ్నలు అడిగి వారి విద్యా సామర్థ్యాలను పరీక్షించారు. విద్యార్థుల ప్రతిభ పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూనే, ఉపాధ్యాయులు మరింత సృజనాత్మకంగా బోధించాలని సూచించారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం, తాగునీరు, పరిశుభ్రత వంటి సదుపాయాలను కూడా పరిశీలించి విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. తదనంతరం అదే రామన్నగూడెం గ్రామ పంచాయితీ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ నిర్వహించారు. ఈ క్రమంలో కేంద్రంలోని చిన్నారుల హాజరు, పౌష్టికాహార పంపిణీ, గర్భిణీ స్త్రీలు, బాలింతలకు అందిస్తున్న సేవల గురించి ఆరా తీశారు. అలాగే వంట గదిని పరిశీలించి, పిల్లలకు అందిస్తున్న ఆహారం నాణ్యతను పరిశీలించి, కేంద్రంలోని శుభ్రతను కాపాడాలని, భోజనాన్ని మంచిగా ఉడకపెట్టి అందించాలని సిబ్బందికి సూచించారు. చిన్నారుల ఆరోగ్యం, విద్యాభివృద్ధి కోసం అంగన్‌వాడీ కేంద్రాలు కీలకపాత్ర పోషిస్తున్నాయన్నారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్న పిల్లలకు అందే పోషకాహారం సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అదే రామన్నగూడెం గ్రామ పంచాయితీ పరిధిలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ మేరకు పరిసర ప్రాంతంలో పారిశుద్ధ్యం, తాగునీటి సదుపాయం వంటి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని వీధులు, కాలువలు, చెత్త నిర్వహణ విధానం వంటి అంశాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. పంచాయితీ సిబ్బంది పారిశుద్ధ్య పనులను క్రమం తప్పకుండా నిర్వహించాలని ఆదేశించారు. ఈ పరిశీలనలో డిపిఓ యాదగిరి, తహశీల్దార్ కృష్ణయ్య, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## రైతులు,మహిళా సంఘాలకు రుణాల పంపిణీపై చొరవ చూపాలి

### రబీ ధాన్యం కొనుగోలుకు ముందస్తు ఏర్పాట్లు చేయాలి: కలెక్టర్ చంద్రశేఖర్

**ప్రజాపక్షం/నల్లగొండ :** జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ద్వారా రైతులకు పంట రుణాలతో పాటు స్వయం సహాయక మహిళా సంఘాలు, ఇందిరమ్మ గృహ లబ్ధిదారులకు రుణాల పంపిణీలో చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ సూచించారు.బుధవారం డిసిసి బ్యాంకు సమావేశ మందిరంలో జరిగిన సాధారణ సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి బేస్మెంట్ వరకు పనులు చేసుకునేందుకు పేద లబ్ధిదారులకు తక్కువ వడ్డీ రుణాలు ఇవ్వాలని బ్యాంక్ మేనేజర్లను కోరారు.మహిళా సంఘాలకు కూడా రుణ సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. అలాగే జిల్లాలో వ్యవసాయ ఉత్పత్తుల నిల్వ కోసం కోల్డ్ స్టోరేజ్‌లు, గోదాముల ఏర్పాటుకు రుణాలు ఇవ్వాలని సూచించారు.రబీ ధాన్యం కొనుగోలు ప్రారంభం కావడంతో పిఎసిఎస్ సొసైటీలు ముందుగానే కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన ఏర్పాట్లు చేయాలని చెప్పారు. అంతకుముందు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు సి ఈఓ శంకర్రావు మాట్లాడుతూ 1917 లో ప్రారంభమైన నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు 108 సొసైటీలతో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నదని,1000 కోట్ల అభివృద్ధిని సాధించిందని తెలిపారు.ఈ సందర్భంగా ఆయన డిపాజిట్లు,రుణాలు,రైతులకు, గృహ నిర్మాణానికి,విద్యార్థులు, వ్యక్తిగత రుణాలు, తదితర రంగాలలో ఇచ్చిన రుణాలు, తదితర అంశాలను వివరించారు.జిల్లా సహకార అధికారి పత్యా నాయక్,యాదాద్రి,భువనగిరి జిల్లా,సూర్యాపేట డిసిఓలు రమణ,ప్రవీణ్, డిసిసి బ్యాంకు డిడిఎం తదితరులు ఉన్నారు.

## సిఎంఆర్ డెలవరీలను సకాలంలో పూర్తి చేయాలి

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** 2025/26 రబీ సీజన్‌కు సంబంధించిన సిఎంఆర్ డెలవరీలను సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సూచించారు. బుధవారం కలెక్టరేట్‌లోని అడిషనల్ కలెక్టర్ ఛాంబర్‌లో నిర్వహించిన రైస్ మిల్లర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రబీ సీజన్‌లో సుమారు 4,10,000 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. అందుకు అనుగుణంగా మిల్లర్లు తమ రైస్ మిల్లులలో లేదా అవసరమైతే బయట ప్రదేశాలలో కూడా వరి ధాన్యం నిల్వ చేయడానికి తగిన ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అలాగే ఈ సీజన్‌కు అవసరమైన ప్యాడి బస్తాలను మిల్లర్లు రిపేర్ చేసుకొని సిద్ధంగా ఉంచుకోవాలని కోరారు. రబీ 2024/25, ఖరీఫ్ 2025/26 సీజన్లకు సంబంధించిన సిఎంఆర్ డెలివరీలను సకాలంలో పూర్తి చేసి సూర్యాపేట జిల్లాను రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలుపాలని మిల్లర్లను కోరారు. జిల్లాలోని అన్ని బాయిల్డ్, రా రైస్ మిల్లర్లు సిఎంఆర్ కార్యక్రమంలో తప్పనిసరిగా పాల్గొనాలని తెలిపారు. అదేవిధంగా జిల్లాలో సుమారు 335 వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నామన్నారు. అదనపు కలెక్టర్ సీతారామారావు, జిల్లా సివిల్ సప్లై అధికారి మోహన్‌బాబు, జిల్లా మేనేజర్ రాము, సివిల్ సప్లై శాఖ సిబ్బంది, రైస్‌మిల్లర్లు పాల్గొన్నారు.



## పౌష్టికహారం అందించాలి

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ పాఠశాలలో పిల్లలకు అందించే పోషక ఆహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కౌన్సిలర్ నందిగామ శ్రీనివాస్ అన్నారు. బుధవారం అంగన్‌వాడీ 1, 2వ సెంటర్లలో జరిగిన ఎంఎల్‌ఎంఎస్‌సి కమిటి సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం పిల్లలకు అందించే పాలు, గుడ్లు, పిండి, మురుగులు వంటి పౌష్టికాహారం పిల్లలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు మేకల ఇంద్రసేనరాణి, నందిగామ సుధారాణి, స్కూల్ హెచ్‌ఎం చందియా ప్రభాకరెడ్డి, ఎఎన్‌ఎం మాధవి, సుశీల పాల్గొన్నారు.

## నిత్యావసర సరుకులు



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** న్యూలైఫ్ లింగగిరి సోసైటీ వారి ఆర్థిక సాయంతో నిరుపేద కుటుంబానికి నిత్యావసర సరుకులను అందజేశారు. బుధవారం మండల పరిధిలోని లింగగిరి గ్రామంలో గుమ్మడెల్లి కోటయ్య భార్య లక్ష్మి కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగోలేకపోవడంతో స్పదించిన వారు నెలకు సరిఫోను నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సుందర్‌రావు, ప్రధాన కార్యదర్శి రవి, నాగయ్య, నాగార్జున, మహేష్ పాల్గొన్నారు.

## పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం/గరిడేపల్లి:** ప్రభుత్వం పశు సంవర్ధక శాఖ ద్వారా గ్రామాల్లో నిర్వహిస్తున్న పశువైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని గానుగబండ సర్పంచ్ కడియాల పద్మ అప్పయ్య, మండల పశువైద్యాధికారి రవినాయక్ లు అన్నారు. బుధవారం మండలంలోని గానుగబండ గ్రామంలో ఉచిత మెగా పశువైద్య శిబిరాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా45 గేదెలకు, పది ఆవులకు గాలికుంటు టీకాలు వేశారు. జనరల్, గర్భకోశ సంబధిత వ్యాధులకు చికిత్స అందించారు. 40 దూడలకు నట్టల మందును తాపించారు. గోపాలమిత్ర సూపర్‌వైజర్ దుగ్యాల లింగయ్య, సిబ్బంది ఉపేందర్, జవహర్ లాల్ నెహ్రూ, గోపాలమిత్రలు వీరారెడ్డి, వెంకటేశ్వర్లు, పాడిగేదెల రైతులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

**ప్రజాపక్షం/త్రిపురారం:** ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తానని త్రిపురారం గ్రామ సర్పంచ్ బైరం లక్ష్మీ కృష్ణ తెలిపారు. బుధవారం ప్రజాపాలనప్రగతి ప్రణాళికలో భాగంగా మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏఈ బాలు నాయక్ పాల్గొన్నారు.



# ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలు



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** తాజ్ పూర్ గ్రామ ఎంపియుపిఎస్ పాఠశాలలో బుధవారం స్వపరిపాలన దినోత్సవ వేడుకలు నిర్వహించారు. అందులో భాగంగా విద్యార్థులు ప్రజాప్రతినిధులుగా, అధికారులుగా, ఉపాధ్యాయులుగా, కలెక్టర్, గ్రామ సర్పంచ్, ఎంఈఓ, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితర వివిధ పాత్రలు పోషించి ఎంతో చక్కని ప్రతిభ కనపర్చి అతిధులను ఆకర్షించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిధిగా గ్రామసర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ విచ్చేసి స్వపరిపాలన దినోత్సవ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు ఎంతో ప్రతిభ కనపరిచారని మీరు పోషించిన ఈ పాత్రలు భవిష్యత్తులో నిజం చేసుకునే విదంగా కష్ట పడి చదవాలని, మీ మీ జీవితాల్లో ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. స్వపరిపాలన దినోత్సవ పాత్రదారులకు జ్ఞాపికాలను అందించి పాఠశాలకు ఎల్లవేళలా తన వంతుగా పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సామజిక వేత్త డా॥ ర్యాకల శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి బి.నరేందర్, ఉప సర్పంచ్ వరిగంటి కృష్ణ, ఏఏఎంసి చైర్మన్ వరిగంటి రమ్య, వార్డు సభ్యులు పల్లెపాటి కృష్ణ, మహ్మద్ గాలిబీ, బొమ్మారపు రామక్రిష్ణ, బొమ్మారపు లక్ష్మి , బీట్కూరి మహేష్, వరిగంటి మానస, షేక్ అహ్మద్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా ప్రారంభమైన కన్వొకేషన్స్ 2026 ప్రోగ్రామ్



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** మండలంలోని దేశముఖిలో ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా సైనిక శిక్షణ డిగ్రీ కళాశాలలో బుధవారం కన్వొకేషన్స్ 2026 ప్రోగ్రాం ఎంతో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. రేపటి వరకు జరగనున్న ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా గ్రామ సర్పంచ్ దుర్గం జంగయ్య తో పాటు విద్యా లయ ప్రిన్సిపల్ అధికారులు ముఖ్య నాయకులు పాల్గొని స్పోర్ట్స్ మీట్ ను ప్రారంభించారు. గౌరవ వందనాలతో, కవాతులతో స్వాగతం పలికారు. 30 డిగ్రీ కళాశాలల విద్యార్థినులు నిర్వహించిన కళాశాల కాంటిజంట్ మార్చింగ్ ప్రేక్షకులను ఆకట్టుకుంది. సర్పంచ్, అడిషనల్ సెక్రటరీ గీతా నాయక్ క్రీడాజ్యోతిని వెలిగించి విద్యార్థినిల్లో క్రీడాస్ఫూర్తిని ప్రజ్వలింప చేశారు. ఈ కార్యక్రమాలు ఇదేవిధంగా మూడు రోజుల పాటు జరగనున్న ఈ కార్యక్రమంలో 1600 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.కే శ్రీలత తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నూకల అశోక్, వార్డు మెంబర్ లింగం, గిడుగు రాములు, జక్కల శంకర్, పోచంపల్లి మండల ప్రెసిడెంట్ పొంగ రాజు యాదవ్, గురుకుల విద్యాలయాల జాయింట్ సెక్రెటరీ సక్రు నాయక్, పిఎస్ ఆర్ శర్మ, డిప్యూటీ సెక్రటరీలు డి.శ్రీనివాస్ విద్యార్థులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# బయోటెక్నాలజీతోనే ఆరోగ్య భారత్.. పర్యావరణ పరిరక్షణ సాధ్యం



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** దేశ ఆరోగ్యం, పర్యావరణాన్ని కాపాడటంలోనూ బయోటెక్నాలజీ పాత్ర వెలకట్టలేనిదని యాదాద్రి భువనగిరి జిల్లా, బీబీనగర్ ఎయిమ్స్ డీన్ అకడమిక్స్ ప్రొఫెసర్ రాహుల్ నారంగ్ అన్నారు. యాదాద్ర దేశ్ముఖిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలో బుధవారం 'ద బయోకల్చరల్ బ్రిడ్జ్, వై ద ఫ్యూచర్ ఫర్ ఇండియా ఈజ్ ఇంటర్ డిసిప్లినరీ అనే అంశంపై ప్రత్యేక సెషన్ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ రాహుల్ నారంగ్ ప్రసంగిస్తూ... మారుతున్న కాలానికి అనుగుణంగా విజ్ఞాన శాస్త్రం సరిహద్దులు దాటాలని, వివిధ విభాగాల కలయికతోనే భారతదేశం గ్లోబల్ రీసెర్చ్ హబ్గా మారుతుందని అన్నారు. అద్భుతంగా వస్తున్న ఆధునిక టెక్నాలజీ ఇతర రంగాల సాంకేతికతను బయోటెక్నాలజీకి జోడించినప్పుడే ప్రపంచ స్థాయి ఆవిష్కరణలు సాధ్యమవుతాయని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ఈ సవాలును ఎదుర్కోవడానికి 'బయోరెమిడియేషన్' వంటి పద్ధతుల ద్వారా కాలుష్యాన్ని తగ్గించాల్సిన అవసరముందన్నారు. అనంతరం విజ్ఞాన్స్ యూనివర్సిటీ డైరెక్టర్ ప్రొఫెసర్ వైవీ దాసేశ్వరరావు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయా విభాగాల డీన్లు, డైరెక్టర్లు, హెచ్‌ఓడీలు, అధ్యాపక బృందం, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఈద్గాలో అన్ని సౌకర్యాలు కల్పించాలి



**ప్రజాపక్షం/సూర్యాపేట రూరల్ :** ఈనెల 21న జరిగే రంజాన్ పర్వదినం పురస్కరించుకొని ఈద్గా వద్ద అన్ని సౌకర్యాలు కల్పించాలని మున్సిపల్ కమీషనర్ హనుమంత రెడ్డి, వైస్ చైర్మన్ షఫీ ఉల్లా అన్నారు. బుధవారం జిల్లా కేంద్రం భాషానాయక్ తండలో గల ఈద్గాను పరిశీలించి మాట్లాడారు. వేలాది మంది ముస్లీం సోదరులు ఈద్గాకు చేరుకుని ప్రార్థనలు చేసే అవకాశం ఉన్నందున ఎలాంటి అసౌకర్యాలకు తావులేకుండా చూడాలన్నారు. ఈద్గా మైదనంలో చెత్తాచెదారం లేకుండా శుభ్రం చేయాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు పారిశుద్ధ్య పనులు చేపడుతున్నారని తెలిపారు. ప్రార్థనకు వచ్చే ముస్లీం సోదరులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. పండుగ రోజున నీటివసతి కల్పించాలన్నారు. పట్టణంలోని అన్ని మసీదుల వద్ద పారిశుద్ధ్య పనులు చేపట్టాలని, విద్యుత్ బల్బులు లేనిచోట బల్బులను ఏర్పాటు చేయాలని, మసీదుల వద్ద ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సంద్రపాటి విజయ్ కుమార్, రాపర్తి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అంజద్ అలీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు మొరిశెట్టి లక్షాది, డిఈ సత్యరావు, శానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, నాయకులు భూక్యా మహేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కరెంటు లోవోల్టేజ్ రైతులు ఇబ్బందులు

**ప్రజాపక్షం/అడ్డగూడూరు :** కరెంటు లోవోల్టేజ్‌తో రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. అడ్డగూడూరు మండలకేంద్రంలో అడ్డగూడూరు, చిన్నపడిశాల, గట్టుసింగారంలో విద్యుత్ సబ్ స్టేషన్లు ఉన్నాయి. సబ్ స్టేషల్లకు సరిపడా నాణ్యమైన విద్యుత్ సరఫరా రాకనే లోవోల్టేజ్ సరఫరా అవుతుందని భావిస్తున్నారు. కరెంటు లోవోల్టేజ్‌తో విద్యుత్ మోటార్లు కాలిపోతున్నాయి. కొన్ని మోటార్లు నడుస్తలేవు, త్రిఫేస్ కరెంటులో ఇండ్లలో ప్యాన్లుకూడా నెమ్మదిగా తిరుగుతున్నాయి. దోమలు భారిన పడి ప్రజలు రోగాలకు గురౌతున్నారు. ముఖ్యంగా త్రిఫేస్ కరెంటు అంతరాయం ఏర్పడుతుంది. రైతులు ఇబ్బందులు పడుతున్నారు. లోవోల్టేజ్ సమస్య, కరెంటు అంతరాయం లేకుండా ప్రజాప్రతినిధులు అధికారులు పరిశీలించి నాణ్యమైన విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకోవాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. వరిపోలాలు పొట్టకొచ్చాయి కరెంటు సమస్యతో రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నామని వాపోతున్నారు.

## పాఠశాలల్లో స్వపరిపాలన



**ప్రజాపక్షం/చిట్యాల:** నల్లగొండ జిల్లా చిట్యాల మండలంలోని పలు పాఠశాలల్లో బుధవారం రోజున నిర్వహించిన స్వపరిపాలన దినోత్సవంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మండలంలోని ఎలికట్టె గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, సుంకెనపల్లిలోని ప్రాథమికోన్నత పాఠశాలల్లో విద్యార్థులు అధికారులుగా, ఉపాధ్యాయులుగా భిన్నమైన పాత్రలను పోషించి మెప్పించారు. ఈ కార్యక్రమంలో సుంకెనపల్లి సర్పంచ్ సునితయాదయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె నర్సింహ్మా, ఎన్ శాంతకుమారి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

**పాఠశాలకు మైక్‌సెట్ బహుకరణ:** మండలంలోని బోయగుబ్బ పాఠశాల విద్యార్థుల సౌకర్యార్థం గ్రామానికి చెందిన గుండమల్ల యాదగిరి తన తల్లిదండ్రులైన కీ.శే. చంద్రయ్య, అంజమ్మల జ్ఞాపకార్థం మైక్‌సెట్‌ను బహుకరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోమటిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు గోపగోని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఏది మార్పు నాటిక




**ప్రజాపక్షం/వలిగొండ :** వలిగొండ మండల పరిధిలోని దుప్పల్లి గ్రామంలో తెలంగాణ ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నాటిక ప్రదర్శించారు. ఈ నాటిక రచయిత దర్శకుడు నీలం నరేష్ మాట్లాడుతూ ప్రజలకు మొబైల్ ఫోన్ ద్వారా జరిగేటటువంటి అనర్థాలు మరియు ఉపయోగాలు ఏమిటి అని పిల్లలకు గ్రామంలో ఉన్నటువంటి ప్రజలందరికీ పిల్లల తల్లిదండ్రులకు ఫోన్లు ఇవ్వడం ద్వారా పిల్లలు ఫోన్లు చూడడం ద్వారా ఎలాంటి సమస్యలు వస్తున్నాయని నాటిక రూపంలో అద్భుతంగా ప్రదర్శించారు. ఈ నాటికలో నటించినటువంటి జయేశ్, పునీత్ చక్రవర్తి, జై మోక్షిత్, గాయత్రి, మణిదీప్, శ్రీకాంత్, శివ సాయి, చినుకు, ప్రజ్ఞనా, మానుశ్రీ, రుత్విక్, హరిచంద్ర ప్రసాద్ దర్శన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జనార్ధన్ రెడ్డి సేవలు మరువలేనివి



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** ఆర్అండ్‌బి సూపరిండెంట్ ఇంజనీర్‌గా పనిచేసిన రిటైర్డ్ ఉద్యోగి డివి జనార్ధన్ రెడ్డి సేవలు మరువలేనివని ఆయన మరణం కుటుంబానికి, సమాజానికి తీరనిలోటని మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ అన్నారు. బుధవారం మృతి చెందిన దండ వెంకట్ జనార్ధన్ రెడ్డి (86) భౌతికకాయాన్ని ఆయన సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించే సంతాపం ప్రకటించారు. నివాళులర్పించిన వారిలో నాయకులు మన్మధరెడ్డి ఉన్నారు.



## ఆడపిల్లల రక్షణ అందరి బాధ్యత

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ఆడపిల్లల రక్షణ అందరి బాధ్యత అని సూపర్‌వైజర్ మహమ్మద్ నజీమాబేగం అన్నారు. సీడీపీవో మమత ఆదేశానుసారం బుధవారం మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్టు పరిధి గాంధీనగర్ జడ్పీ హైస్కూల్ షాబునగర్‌లో భేటీ బచావో భేటీ పడావో కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబరచిన వారికి బహుమతులను అందచేసి మాట్లాడారు. బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. పిల్లల దత్తత చట్టబద్ధంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వీరయ్య, ఉపాధ్యాయులు కల్పన, జ్యోతిలక్ష్మి , నాగయ్య, నరేందర్ తదితరులు ఉన్నారు.

## నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న ప్రభుత్వాలు

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** నింగినంటుతున్న నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించడంలో పాలక ప్రభుత్వాలు, అధికారులు పూర్తిగా విఫలం చెందారని బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు తిరందాసు విష్ణు ఆరోపించారు. బుధవారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ అడ్డు అదుపు లేకుండా పెరిగిపోతున్న ధరలను అరికట్టకుండా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం బాధాకరమన్నారు. వంట నూనెలు, ఎండు మిర్చి, పల్లీలు సామాన్యులకు అందుబాటులో లేవన్నారు. ధరల నియంత్రణకు చేపడుతున్న చర్యలు కాగితాలకే పరిమితమయ్యాయని ఎద్దేవా చేశారు. పేద, మధ్య తరగతి ప్రజల స్థితిగతులను దృష్టిలో పెట్టుకోని ధరల నియంత్రణకు సత్వరమే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

## విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలు

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని, దాని కోసం స్వపరిపాలన దినోత్సవ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాష్యానాయక్ అన్నారు. బుధవారం ప్రాథమిక పాఠశాల ఎన్‌ఎస్పీ క్యాంప్‌లో విద్యార్థులు గవర్నర్‌గా దిషిత, సీఎంగా సత్యం, విద్యాశాఖ మంత్రిగా వైష్ణవి, ఆర్‌జేడీగా ఆఫ్రీన్, ఫిరదోస్, కలెక్టర్‌గా స్పందన, డీఈవోగా ఆసియా, ఎంఈవోగా పున్న హర్షిణి, ప్రధానోపాధ్యాయులుగా నూహర్ష, టీర్లుగా వివిధ పాత్రలు సమర్ధవంతంగా నిర్వహించడం పట్ల ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుదర్శన్‌రెడ్డి, జానయ్య, లక్ష్మి నారాయణ, ఆదిలక్ష్మి , వెంకటలక్ష్మి , సిబ్బంది భూలక్ష్మి , వాసు, వర్ష, మదారమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.



## దివ్యాంగుల బాగోగులు ప్రభుత్వమే చూడాలి





**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** దివ్యాంగుల బాగోగులను ప్రభుత్వమే చూడాలని సీపీఐ నాయకులు బుధవారం సబ్ కలెక్టర్ నారాయణ్అమిత్, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ డివిజన్ పరిధిలో ప్రైవేట్ సంస్థలు అధికంగా ఉన్నాయని, దివ్యాంగులకు జీవనోపాధి కల్పించేందుకు ప్రభుత్వం సత్వరమే చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. దివ్యాంగులకు సరైన ఉపాధి లేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ సంస్థల్లో మూడు శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ అర్హత ఉన్న వారికి ఉద్యోగ నియామకాలు కల్పిస్తున్న ప్రభుత్వం అదే తరహాలో ప్రైవేట్ సంస్థలైన రైస్ మిల్లులు, సీఎంఆర్, చెన్నై, జీవీ మాల్స్, డీమార్ట్, రిలయన్స్, లలిత జ్యువెలరి, మలబార్ గోల్డ్, మాల్స్‌లలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని సూచించారు. ఆయన వెంట మండల కార్యదర్శి అంజనపల్లి రామలింగం, జిల్లా యాదగిరి, రిటైర్డ్ ప్రిన్సిపాల్ సాలె జగన్, జిల్లా సహాయ కార్యదర్శి బిల్లా కనకయ్య, షమీం, పరమేష్, వేణు, అనంతరాజు, అజిత్, సిద్దార్ధ, మౌనిక, రాజు, రవి, గౌస్ తదితరులు ఉన్నారు.

## కళారంగం పరిరక్షణకు చేస్తున్న కృషి అభినందనీయం

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ఏండ్ల తరబడి కళారంగం పరిరక్షణకు చేస్తున్న కృషి అభినందనీయమని ప్రముఖ పారిశ్రామిక వేత్తలు రంగా రవికుమార్, రంగా శ్రీధర్‌లు అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక శాఖ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, మిర్యాలగూడ సాంస్కృతిక కళా కేంద్రం ఆధ్వర్యంలో కళాభారతి ఆడిటోరియంలో మూడవ రోజు బుధవారం జాతీయస్థాయి పద్యనాటక, సాంఘీక నాటక పోటీలు, నృత్యాలను జ్యోతి వెలిగించి ప్రారంభించి మాట్లాడారు. అంతరించిపోతున్న కళారంగాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. నాటక ప్రదర్శన ద్వారా మిర్యాలగూడ పేరు ప్రఖ్యాతలు తీసుకొస్తున్న కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. తాము వ్యాపార రంగంలో ఎంత బిజీగా ఉన్నా ఈ నాటికల వల్ల కలిగే ఆనందం వర్ణనాతీమన్నారు. నాటికల్లో నటించే అదృష్టం మాకు లేకపోయినా నిర్వాహకులకు తాము ఇచ్చే సహాయం చాలా చిన్నదన్నారు. అనంతరం వారు నటీనటులకు, నిర్వాహకులకు పారితోషికంతోపాటు షీల్డ్, ప్రశంసా పత్రాలను అందించారు. కాగా 'త్యాగశీలి దధీచి మహర్షి' అనే పద్య నాటకాన్ని టీబీఆర్ ఆర్ట్స్ హైద్రాబాద్‌వారు నటించగా, 'భక్త ప్రహ్లాద' అనే పద్య నాటకాన్ని నవక్రాంతి కల్చరల్ అసోసియేషన్ హైద్రాబాద్, 'ఉరి' సాంఘీక నాటికను వెలగలేరు థియేటర్ ఆర్ట్స్ వెలగలేరు, 'వేదాంతం' సాంఘీక నాటికలను శ్రీ షిరిడిసాయి కల్చరల్ వెల్ఫేర్ అసోసియేషణ్ అనకాపల్లి, 'తితీక్ష సాంఘీక నాటికను బివికె క్రియేషన్స్ కాకినాడ వారు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ సాంస్కృతిక కళాకేంద్రం వ్యవస్థాపక అధ్యక్షుడు తడకమళ్ల రామచంద్రరావు, అధ్యక్షుడు రామావతరాం, కార్యదర్శి పులి కృష్ణమూర్తిశర్మ, వెంకటలక్ష్మి నారాయణశర్మ, సాయిలు, సత్యనారాయణచారి, లక్ష్మయ్య, ఎల్లయ్య, సత్యనారాయణ, శ్రీనివాసరావు, రాఘవయ్య, శైలజ, సరస్వతి, నాగమని, ఉపేందర్, బాబురావు, వీరప్రతాప్, రాజారం తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి దుకాణాదారుడు నాణ్యతాప్రమాణాలు పాటించాలి



**ప్రజాపక్షం/చండూరుః** చండూరు మున్సిపాలిటీలో ఉన్న ప్రతి వాణిజ్య దుకాణాదారుడు వినియోగదారులకు అందించే ప్రతి వస్తువుతో పాటు తినుబండారాలలో వినియోగించే వస్తువులలో నాణ్యత ఉండాలని మున్సిపల్ కమిషనర్ మల్లేశం అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బుధవారం మున్సిపాలిటీ పరిధిలో గల హోటల్స్, రెస్టారెంట్లు ,టిఫిన్ సెంటర్‌లు ,బెకరి షాపులలో మున్సిపల్ సిబ్బంది తనిఖీలు నిర్వహించారు. నాణ్యత ప్రమాణాలు పాటించకుండా ఇష్టం వచ్చిన రీతిలో వ్యాపారాలు నిర్వహిస్తున్నట్లు అంతే కాకుండ సింగల్ యూస్ ప్లాస్టిక్ కవర్లతో షాపుల యాజమానులు వ్యాపారం నిర్వహస్తున్నట్లు గుర్తించారు. తనిఖీలో నాణ్యత పాటించకుండా, సింగల్ యూస్ ప్లాస్టిక్ కవర్లను వినియోగిస్తున్న పలు హోటల్స్ ,రెస్టారెంట్లు, టిఫిన్ సెంటర్స్, బెకరిల షాపుల యాజమనుదారులకు 7,500 రూపాయల జరిమానా విధించడం జరిగిందని కమీషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్లు శ్రీరాములు , సాయిరాం, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ అరవింద్ రెడ్డి ,బిల్ కలెక్టర్స్ , మహేష్ ,రమేష్ ,మంజుల పాల్గొన్నారు.

## స్పీకర్ నిర్ణయం రాజ్యాంగ విరుద్ధం

**ప్రజాపక్షం/చండూరుః** ఎమ్మెల్యే లు దానం నాగేందర్ , కడియం శ్రీహరి పార్టీ ఫిరాయింపుల కేసులో బుధవారం తెలంగాణ శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ తీసుకున్న నిర్ణయం రాజ్యాంగ విరుద్ధమని బిజెవైఎం రాష్ట్ర నాయకులు పిన్నింటి నరేందర్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన చండూరులో నిర్వహించన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎమ్మెల్యేలు దానం నాగేందర్ , కడయం శ్రీహరి బిఆర్ఎస్ పార్టీ గుర్తుపై గెలిచిన ఆరు మాసాలలోనే పార్టీ మారి కాంగ్రెస్ అభ్యర్థిగా ,కాంగ్రెస్ బిఫాంపై లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసిన విషయం రాష్ట్ర ప్రజలందరూ చూశారని గుర్తుచేశారు. ఇది ఖచ్చితంగా ప్రజా తీర్పును, ప్రజా స్వామ్యాన్ని అపహాస్యం చేయడమే తప్ప ఇంకేమి లేదని దుయ్యబట్టారు.ఈ సమావేశంలో పెసర్ల హరీష్ , ఆస్కాని శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** వేసవి కాలంలో బాటసారులు, ప్రయాణికుల దాహార్తి తీర్చేందుకు ఫైనాన్స్ అసోసియేషన్ సభ్యులు గత 15 సంవత్సరాలుగా వేసవి కాలంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి అన్నారు.ది నల్గొండ ఫైనాన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని క్లాక్ టవర్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మేయర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించి మాట్లాడుతూ అసోసియేషన్ వ్యాపారంతో పాటు సామాజిక సేవలో కూడా ముందుండడం ఆదర్శప్రాయమని అన్నారు. అసోసియేషన్ అధ్యక్షుడు ఆమంచి రాజలింగం,ప్రధాన కార్యదర్శి డాక్టర్ మర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డిలు మాట్లాడుతూ మాట్లాడుతూ ఫైనాన్స్ అసోసియేషన్ గత 24 సంవత్సరాలుగా పట్టణంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి,కోశాధికారి మామిడి శ్రావణ్,గౌరవ సలహాదారులు నందికొండ శ్రీనివాస్,లీగల్ అడ్వైజర్ ఐతరాజు మోహన్,కార్యదర్శి నందికొండ సైదులు పాల్గొన్నారు.

## రైతు సమస్యలను పరిష్కరించాలి



**ప్రజాపక్షం/చిట్యాలః** నల్లగొండ జిల్లా చిట్యాల ప్రాంత రైతులు ధాన్యం అమ్మకం విషయంలో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని రైతు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కోమటిరెడ్డి రాంరెడ్డి, జిట్ట బొందయ్యలు డిమాండ్ చేశారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై బుధవారం రైతు సంఘం ఆధ్వర్యంలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం అధికారికి వినతిపత్రాన్ని అందజేసిన అనంతరం వారు మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని రైతులకు ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం రాశులు వేసుకోవడానికి అనువైన స్థలం లేక ఇబ్బందులెదుర్కొంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు నారబోయిన శ్రీనివాస్, ఏళ్ళ మల్లేశం, రెముడాల యాదయ్య, వరకాంతం నరేందర్‌రెడ్డి, ఆగు వెంకన్న, చొప్పరి మల్లేశం, రావుల మల్లారెడ్డి, నర్సిరెడ్డి పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధికి సహకరించండి



**ప్రజాపక్షం/చిట్యాలః** నల్లగొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటి కేంద్రంలో ఉన్న పిఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధికి సహకరించాలని పాఠశాల బృందం బుధవారం రోజున తెలంగాణ డైరీ డెవలప్‌మెంట్ చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి కలిసి విజప్తి చేశారు. పాఠశాలలో డైనింగ్ హాల్ లేక విద్యార్థులు ఆరుబయట కూర్చొని భోజనం చేస్తున్నారని, పాఠశాలలో అటెండర్ పోస్టు ఖాళీగా ఉందని, కంప్యూటర్ ఆపరేటర్ లేకపోవడంతో విద్యార్థులు సాంకేతిక విద్యను అందుకోలేకపోతున్నారని అన్నారు. పాఠశాల సుందరీకరణ కోసం రంగులు వేయించాలని వారు ఆయనను కోరారు. అమిత్‌రెడ్డిని కలిసిన వారిలో పాఠశాల ఇంఛార్జ్ ప్రదానోపాధ్యాయులు చిలకరాజు శ్రీనివాస్, సిబ్బంది కోనం శ్రీనివాస్, ఎన్ సైదులు, కుసుమ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## పదవీ స్వీకారానికి తరలిరావాలి

**ప్రజాపక్షం/చిట్యాలః** కాంగ్రెస్ పార్టీ ఎస్‌సి సెల్ రాష్ట్ర అధ్యక్షుడిగా నియామకమై నేడు పదవీ బాధ్యతలు స్వీకరిస్తున్న మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణను అభినందించడానికి కార్యకర్తలు తరలిరావాలని పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు బోడ స్వామి పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లోని కాంగ్రెస్ కార్యాలయమైన గాంధీ భవన్‌లో మధ్యాహ్నం 3 గంటలకు సత్యనారాయణ బాధ్యతలు తీసుకోనున్నారని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.



## ఆర్థిక సహాయం

ప్రజాపక్షం/వలిగొండ : వలిగొండ మండల కేంద్రంలో అయ్యప్ప కాలనీలోని కీర్తిశేషులు పోతగాని సత్తయ్య కూతురు పోతగాని భాగ్య అనారోగ్యంతో బుధవారం ఉదయం మరణించారు. సమాచారం తెలిసిన వెంటనే ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి వారి కుటుంబ సభ్యులకు రూ.5000 ఆర్థిక సాయం అందజేశారు.

## తప్పక పాటించాలి



ప్రజాపక్షం/అర్వపల్లి : ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు పరిసరాల పరిశుభ్రత తప్పక పాటించాలని గ్రామ సర్పంచ్ కర్నాటి వెంకన్న అన్నారు. బుధవారం మండలంలోని రామన్నగూడెం గ్రామ పంచాయితీ పరిధిలోని చాకలిగూడెంలో పారిశుద్ధ్య పనుల్లో భాగంగా మురుగునీటి కాల్వల్లో పూడిక మట్టి తొలగించి బ్లీచింగ్ పౌడర్ చల్లి శుభ్రం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ లింగంపల్లి రవీందర్, పంచాయితీ కార్యదర్శి సుధాకర్, ఏఎన్ఎం గిరిజ, వార్డు సభ్యులు గంట రవి, తవిటి సైదులు, ముధావర్ తనేష్, ఆశా కార్యకర్తలు శైలజ, జయమ్మ పాల్గొన్నారు.

## పరిశుభ్రంగా ఉంచుకోవాలి

ప్రజాపక్షం/అర్వపల్లి : మన ఇంటి చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామ సర్పంచ్ చిల్లంచర్ల విద్యాసాగర్ అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో బుధవారం కాలనీలను పరిశీలించారు. గ్రామస్తులు తడి పొడి చెత్తను తప్పనిసరిగా వేరిచేసి పరిశుద్ధ కార్మికులకు అందించాలని సూచించారు. వీధుల వెంట వాటర్ ట్యాంక్‌లో డ్రైనేజీ కాలువలో బ్లీచింగ్ పౌడర్‌ను చల్లి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ మామిడి శ్రీనివాస్, వార్డు సభ్యులు, మార్కెట్ కమిటి డైరెక్టర్ బైరబోయిన సైదులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బైరబోయిన మహారాజు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సిసిరోడ్లు పనులు ప్రారంభం

ప్రజాపక్షం/మోతె : మండలంలోని నర్సింహాపురం గ్రామంలో సిసి రోడ్ల పనులు ప్రారంభం చేసినట్లు గ్రామ కార్యదర్శి బక్కయ్య చెప్పారు. కోదాడ శాసనసభ్యులు పద్మావతి రెడ్డి సహకారంతో సుమారు రూ.5లక్షల నిధులు విడుదల చేసినట్లు చెప్పారు. గ్రామాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకారం చేసుకోవాలని ప్రభుత్వం అందించే ప్రతి పథకం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోదానాయక్, వెంకట్‌రెడ్డి, ఉపేందర్, సురేష్ నాయక్, శ్రీను, నగేష్, గుర్వయ్య, సుమలత, శేఖర్ పాల్గొన్నారు.



# పదో తరగతి పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

**4 పరీక్షా కేంద్రాలలో 814 మంది హాజరుకానున్న విద్యార్థులు : 46 మంది ఇన్విజిలేటర్స్**

ప్రజాపక్షం/నకిరేకల్ : మార్చి 14 నుంచి ఏప్రిల్ 14 వరకు పదో తరగతి వార్షిక పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లునిర్వహించనున్నట్లు నకిరేకల్ ఎంఈఓ మేక నాగయ్య తెలిపారు. పట్టణంలోని నాలుగు పరీక్షా కేంద్రాల్లో మొత్తం 814 మంది విద్యార్థులుహాజరుకానున్నారు.జడ్‌పిహెచ్ఎస్ లో 190 మంది, జడ్‌పిహెచ్ఎస్ గర్ల్స్‌లో 147 మంది, టీజీడబ్ల్యూఆర్ఎస్ గర్ల్స్ లో 240 మంది, ఏవీఎం స్కూల్‌లో 237 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. ఈ పరీక్షా కేంద్రాల్లో మొత్తం 46 మంది ఇన్విజిలేటర్లు విధులునిర్వహించనున్నారు.పరీక్షా కేంద్రాల్లో సీటింగ్ ఏర్పాట్లు, తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు తదితర సౌకర్యాలు కల్పించినట్లు చెప్పారు. ప్రతి పరీక్షకు నాలుగు రోజుల వ్యవధి ఉండటంతో విద్యార్థులు ఆ సమయాన్ని సద్వినియోగం చేసుకొని తదుపరి పరీక్షలకు సిద్ధం కావాలని సూచించారు.విద్యార్థులు పరీక్షలకు మొబైల్ ఫోన్లు లేదా ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకురాకూడదని, తల్లిదండ్రులు పరీక్షా కేంద్రాల వద్ద గుమిగూడవద్దని తెలిపారు. పదో తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు.

# మొక్కలు నాటి పచ్చదనానికి శ్రీకారం చుట్టిన మహిళలు



ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలనప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా నల్లగొండ పట్టణంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. సిడిఎంఏ ఆదేశాల మేరకు బుధవారం నగర పాలక సంస్థ పరిధిలోని 35వ డివిజన్‌లో ccచెట్ల కోసం మహిళలు అనే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళలు పెద్ద ఎత్తున మొక్కలు నాటి పరిసరాలను పచ్చదనంతో నింపేందుకు ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ పి.శరత్ చంద్ర మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరు కనీసం ఒక మొక్క నాటి దాన్ని సంరక్షించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ,35వ డివిజన్ కార్పొరేటర్ మంగమ్మ,అసిస్టెంట్ కమిషనర్ రవీందర్ రెడ్డి, మెప్మా సిబ్బంది శ్రీనివాస్, జి. జ్యోతి, కే. రాజా,ఆర్పీలు శిల్ప,ప్రమిల,అశ్విత, పద్మ,సుస్మా,తదితరులు పాల్గొన్నారు.

# పంట మార్పిడి తోనే అధిక దిగుబడులు

ప్రజాపక్షం/హాలియా: తరచూ పంట మార్పిడి విధానం అవలంబించడం వలన దిగుబడులు పెరుగుతాయని ఏ.డి.ఏ. సరిత అన్నారు. బుధవారం హాలియాలోని రైతు వేదికలో ఏర్పాటుచేసిన రైతుల అవగాహన సమావేశంలో ఆమె మాట్లాడారు. రైతులు ఎప్పుడు ఒకే రకమైన ధాన్యాన్ని సాగు చేయడం వలన చీడపీడలు చేరతాయని దీనివలన రైతులు నష్టపోయే ప్రమాదం ఉందని చెప్పారు. ఒకే సాగు విధానం చేపడితే భూసారం కూడా తగ్గుతుందని అందువలన పంట మార్పిడిని అవలంబించాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ప్లాంట్ బ్రీడింగ్ శాస్త్రవేత్త శివప్రసాద్, సీనియర్ శాస్త్రవేత్త



డాక్టర్ చంద్రశేఖర్ లు పంట సాగు విధానంలో రైతులకు మెళకువలు నేర్పించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వెంకన్న,ఏటీఎం ఏవైస్ చైర్మన్ వేణుగోపాల్, హర్షిత పాల్గొన్నారు.

# వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానంపై రైతులకు శిక్షణ



ప్రజాపక్షం/గుండాల; యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల పరిధిలోని స్థానిక రైతు వేదికలో బుధవారం ఆత్మ పథకంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి సూరజ్‌కుమార్ ఆధ్వర్యంలో రైతులకు వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానంపై శిక్షణ కార్యక్రమంలో నిర్వహించారు. ఈసందర్భంగా వ్యవసాయ శాస్త్రవేత్త రవీందర్ మాట్లాడుతూ తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందేందుకు రైతులు రసాయనిక ఎరువుల వినియోగాన్ని తగ్గించాలని సూచించారు. సాధ్యమైనంత వరకు జీవామృతం తయారు చేసుకొని వినియోగించడం, పచ్చిరొట్ట సాగు చేయడం, పశువుల పేడ వంటి సహజ వనరులను ఉపయోగించడం మంచిదని తెలిపారు. గులికలు, యూరియా వాడకాన్ని తగ్గించి అవసరమైనప్పుడు మాత్రమే నానో యూరియాను ఉపయోగించాలని సూచించారు. అనంతరం మండల వ్యవసాయ అధికారి సురజ్‌కుమార్ మాట్లాడుతూ నానో యూరియా వినియోగంతో యూరియా కొరత సమస్యను తగ్గించవచ్చని తెలిపారు. ఈకార్యక్రమంలో మున్నార్ అగ్రి టెక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ ఈశ్వర్, రామారం సర్పంచ్ నాగిరెడ్డి, సూనెగూడెం ఉప సర్పంచ్ ప్రశాంత్‌రెడ్డి, గంగాపురం ఉప సర్పంచ్ వెంకన్న, ఏఈఓలు , రైతులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంతో పర్యావరణాన్ని కాపాడవచ్చు

ప్రజాపక్షం/చింతలపాలెం : ప్రకృతి వ్యవసాయం ద్వారా పర్యావరణాన్ని కాపాడవచ్చని కెవికె గడ్డిపల్లి శాస్త్రవేత్త ఆదర్శ్, మండల వ్యవసాయ అధికారి శశాంక్ అన్నారు. మండల కేంద్రంలో మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పిపిసిఎస్ నందు రైతులకు పంటలలో సమగ్ర సస్యరక్షణ, ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న వర్షాకాలంలో పత్తి విత్తనాలు కొనుగోలు చేసే క్రమంలో తీసుకోవాల్సిన



జాగ్రత్తలు, నకిలీ విత్తనాలు వాటి యొక్క దుష్ప్రభావాలను వివరించారు. అనంతరం మట్టి పరీక్షలు చేసిన కొందరు రైతులకు సాయిల్ హెల్త్ కార్డ్స్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారులు భవన్, భవాని, రైతులు పాల్గొన్నారు

# విద్యుత్ షాక్‌తో మేకలు మృతి



ప్రజాపక్షం/త్రిపురారం: విద్యుత్ షాక్‌కు గురై రెండు మేకలు మృతి చెందిన ఘటన బుధవారం త్రిపురారం మండలంలో చోటుచేసుకుంది. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం బడాయిగడ్డ గ్రామానికి చెందిన మెగావత్ మౌనిక తనకు చెందిన రెండు మేకలను వ్యవసాయ పొలం వద్ద మేతకు తీసుకెళ్లింది.ఈసమయంలో పొలం సమీపంలో ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ వద్దకు వెళ్లిన మేకలు షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాయి.మృతి చెందిన మేకల విలువ సుమారు రూ.40వేల వరకు ఉంటుందని బాధితురాలు తెలిపింది.ఈఘటనతో తనకు ఆర్థిక నష్టం కలిగిందని,అధికారులు స్పందించి నష్టపరిహారం అందించాలని ఆమె కోరింది.

## మంచి ఫలితాలను సాధించాలి




ప్రజాపక్షం/అర్వపల్లి : విద్యార్థులు ఇష్టపడి చదివి మంచి ఫలితాలను సాధించాలని అర్వపల్లి ఎస్ఐ ఈ సైదులు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని స్థానిక జడ్‌పిహెచ్ఎస్ పాఠశాలలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు భారత దేశ బావిభారత పౌరులని సామాజిక అంశాల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఇంటర్నెట్, సైబర్ క్రైం, రోడ్డు ప్రమాదాల పట్ల ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్‌బిఐ క్షేత్ర పర్యటనలో విద్యార్థులు



ప్రజాపక్షం/చింతలపాలెం : క్షేత్రపర్యటనలో భాగంగా జడ్‌పిహెచ్ఎస్ చింతలపాలెం పాఠశాల విద్యార్థులు స్థానిక ఎస్‌బిఐ బ్యాంకును సందర్శించారు. బ్యాంకు మేనేజర్ వేణుగోపాలరావు విద్యార్థులకు అకౌంట్ తీయు విధానము, విత్ డ్రా ఫారములు నింపటం, డిపాజిట్ ఫామ్ నింపటం, డిజిటల్ లావాదేవీలు, చెక్కులు, డిడిలు, ఏటిఎం ఉపయోగించే విధానము, రుణాల మంజూరు మొదలగు విషయాలను సమగ్రంగా వివరించారు. మండల ఎంఇఓ నారపరాజు శ్రీనివాస్, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు పెండెం శ్రీనివాస్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాల కరపత్రాలు ఆవిష్కరణ

ప్రజాపక్షం/నకిరేకల్: కేతేపల్లి మండలం బండపాలెం గుట్టపై కొలువై ఉన్న శ్రీ సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలు,ధ్వజస్తంభ పునఃప్రతిష్ఠా మహోత్సవాల కరపత్రాన్ని బుధవారం పట్టణంలోని తన నివాసంలో నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ఆవిష్కరించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా,అన్ని రకాల వసతులు,ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని ఆలయ కమిటీకి సూచించారు.ఈకార్యక్రమంలో ఆలయ చైర్మన్ మారం మీనా రెడ్డి,బండపాలెం సర్పంచ్ శ్రీనివాస రావు,మాజీ సర్పంచ్లు వంగూరి రాము, వంగూరి జయమ్మ ప్రసాద్,సీనియర్ నాయకులు మారం కోటి రెడ్డి,చెవుగోని గణేష్, వంగూరి నర్సింహా,ఉపసర్పంచ్ రమణమ్మ, ఆలయ ధర్మకర్తలు,తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా వీడ్కోలు

**ప్రజాపక్షం/చండూరుః** మండల పరిధిలోని బోడంగిపర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎంజీఎంలో బుధవారం 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి సుధాకర్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ విద్యార్థులకు భవిష్యత్తు సంకల్పాన్ని వివరించారు. పాఠశాలలో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆటపాటలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ట్రస్ట్ డైరెక్టర్ మంచికంటి వెంకటరమణ , ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

## శీతాకాల ప్రత్యేక శిబిరం



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్1,2ల ఆధ్వర్యంలో బుధవారం శీతాకాల ప్రత్యేక శిబిరం ఐదవ రోజు మండలంలోని గూడూరు, కృష్ణాపురం గ్రామాల్లో అధికారిక విద్య, సాధారణ ఉపాధి లేని యువత సర్వే నిర్వహించారు. సర్వేలో భాగంగా గ్రామాల్లో విద్యకు దూరంగా ఉన్న యువత, ఉపాది లేని యవత గురించి సమాచారాన్ని సేకరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ భీమార్జున్‌రెడ్డి, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ నాగరాజు, శివకృష్ణ, నరేష్, నాగరేఖారాణి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు శ్రీనివాస్‌రావు, స్వప్న, అధ్యాపకులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలి



**ప్రజాపక్షం/హాలియా:** విద్యార్థులు ఒక లక్ష్యంతో చదివి ఉన్నతంగా ఎదగాలని మండల విద్యాధికారి ముచ్చర్ల శ్రీనివాస్ అన్నారు.బుధవారం మండలంలోని మారేపల్లి ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులతో వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఇదే పాఠశాలకు చెందిన విద్యార్థి నరేష్ తన తండ్రి అనుమల సోమయ్య ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాసచార్యులు,శ్రీనివాస చక్రవర్తి, రవి,శ్రీనివాస్,స్వర్ణలత,శ్రీలక్ష్మి,విజయేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నీటి సమస్యలకు పరిష్కారం

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** కొండమల్లేపల్లి పట్టణంలోని అన్ని వార్డులలో నీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతున్నట్లు సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి తెలిపారు. బుధవారం నల్గొండ రోడ్డులోని ముత్యాలమ్మ గుడి ముందు ఉన్న బోరు గత కొన్ని రోజులుగా పనిచేయక అక్కడి వచ్చిన భక్తులు ఇబ్బందులు పడుతుండడంతో పాడైపోయిన పాత మోటర్‌ను తొలగింప చేసి, కొత్త మోటర్‌ను ఏర్పాటు చేయించి నీటి సదుపాయాలన్ని కల్పించారు. 8వ వార్డులో కూడుకపోయిన బోరును రీఫ్రెష్ చేయించి నీటి సదుపాయాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొడిదాల పద్మ వెంకటయ్య, వార్డు సభ్యులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు మెనూ ప్రకారం పోషకాహారం



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారమే నాణ్యమైన పోషకాహారం అందించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ సిబ్బందిని ఆదేశించారు.బుధవారం పట్టణంలోని ఎస్ఎల్‌బీసీ మైనార్టీ వెల్ఫేర్ పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈసందర్భంగా హాస్టల్‌లోని గదులు, వంటగదిని పరిశీలించి విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులను కలెక్టర్ స్వయంగా అడిగి వంట బాగుందా, ప్రతిరోజూ మెనూ అమలు చేస్తున్నారా అనే విషయాలను తెలుసుకున్నారు.పాఠశాల సమీపంలో పాన్, గుట్కా దుకాణాలు కనిపించడంతో పాఠశాలలకు వంద మీటర్ల దూరంలో పాన్, గుట్కా షాపులు లేకుండా చూడాలని డిఎస్‌పికి సూచించారు.ఈ తనిఖీల్లో కలెక్టర్ వెంట జిల్లా మైనారిటీ అధికారి విజయేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ వేణుగోపాల్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# వేసవికాలం తస్మాత్ జాగ్రత్త





**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** వేసవికాలం దృష్ట్యా దొంగతనాలు ఎక్కువగా జరుగుతాయని ప్రజలు తస్మాత్ జాగ్రత్తగా ఉండాలని హుజూర్‌నగర్ ఎస్ఐ బండి మోహన్‌బాబు అన్నారు. బుధవారం హుజూర్‌నగర్‌పోలీస్ స్టేషన్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మఠంపల్లి క్రాస్‌రోడ్డు నందు వాహనాలు తనిఖీ చేస్తుండగా గోవిందాపురం గ్రామానికి చెందిన కొప్పుల శ్రీకాంత్ అనే వ్యక్తి అనుమానస్పదంగా వ్యవహరించడాన్ని గమనించిన పోలీసులు అతనిని పట్టుకొని విచారించగా అతని వద్ద కొంత బంగారం, వెండి వస్తువులు దొరికినవని వాటి గురించి క్షుణ్ణంగా పరిశీలించగా తాను సుమారు రెండు నెలల క్రితం వెంకటరెడ్డి నగర్‌లోని ఒక ఇంటి నందు బంగారు పుస్తెలతాడు, బంగారు చెవి దిద్దులు, గత వారం రోజుల క్రితం గోవిందాపురంలోని ఒక ఇంటి నందు మూడు జతల పట్టీలు, మూడు జతల దిద్దులు, ఒక రోల్డ్ గోల్డ్‌చైన్‌ను దొంగిలించినాడని ఒప్పుకోవడం జరిగిందని తెలిపారు. అతని వద్ద నుండి ఒక బంగారు పుస్తెలతాడు, నాలుగు జతల దిద్దులు, మూడు జతల వెండి పట్టీలు, ఒక రోల్డ్‌గోల్డ్‌చైన్ స్వాధీనం చేసుకుని అతడిని రిమాండ్ పంపించినట్లు తెలిపారు. కొప్పుల శ్రీకాంత్ అనే వ్యక్తి గతంలో హుజూర్‌నగర్, గరిడేపల్లిలో గంజాయి కేసులో ఉన్నాడని, అంతే కాకుండా అతని భార్య కేసు పెట్టగా ఆ కేసు కూడా దర్యాప్తులో ఉందని ఎస్ఐ వివరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్‌లో వీడ్కోలు



**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం వెల్మజాల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గౌసుద్దీన్ మాట్లాడుతూ విద్యార్థులకు పదవ తరగతి ఎంతో కీలకం అని, విద్యార్థులు లక్ష్యాన్ని ఏర్పరుచుకొని ఇష్టంతో చదివి లక్ష్యాలను సాధించాలని అన్నారు. పదవ తరగతి విద్యార్థులు పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు, తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ కురిమిళ్ళ కవిత, ఉప సర్పంచ్ మహేందర్, ప్రధానోపాధ్యాయులు గౌసుద్దీన్, పాఠశాల చైర్మన్ రేణుక, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌జీ కళాశాల అధ్యాపకులకు ప్రొఫెసర్లుగా పదోన్నతి




**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** పట్టణంలోని నాగార్జున ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డా. సముద్రాల ఉపేందర్, రసాయనశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ అంతటి శ్రీనివాసులు ప్రొఫెసర్లుగా పదోన్నతి పొందారు. తెలంగాణ కళాశాల విద్యా కమీషనర్ దేవసేన బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా స్టాఫ్ క్లబ్ తరపున వారిద్దరిని ఘనంగా సన్మానించారు.డెబ్బయి ఏళ్ల ఎన్‌జీ కళాశాల చరిత్రలో ఇక్కడ పనిచేస్తున్న అధ్యాపకులకు ప్రొఫెసర్ పదోన్నతి రావడం ఇదే తొలిసారి కావడం విశేషం.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రవికుమార్, పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ డి. మునిస్వామి, బత్తిని నాగరాజు, తెలుగు విభాగాధ్యక్షులు డాక్టర్ వెల్దండి శ్రీధర్,డాక్టర్ ఎం. శ్రీనివాస్ రెడ్డి, వై.విఆర్. ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు. జాతీయ గ్రీన్ కార్ప్స్ సూచనల మేరకు బుధవారం ఎన్‌జి కళాశాలలో ఏకో క్లబ్ ఆధ్వర్యంలో పేపర్ క్రాఫ్ట్ వర్క్‌షాప్ నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సముద్రాల ఉపేందర్ మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో పర్యావరణంపై బాధ్యతాభావాన్ని పెంచుతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏకో క్లబ్ కన్వీనర్ వి.శిరీష,వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ పరంగి రవి అధ్యాపకులు విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఓహెచ్‌ఆర్ ట్యాంక్ క్లినింగ్

**ప్రజాపక్షం/డిండి;** డిండి మండలంలోని ఎర్రారం గ్రామ పంచాయతీ పరిధిలోని కామధేను గౌరారం గ్రామంలో ప్రజలకు స్వచ్ఛమైన, పరిశుభ్రమైన తాగునీటిని అందించాలని ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బుధవారం సర్పంచ్ బొడ్డుపల్లి వరసాల లక్ష్మయ్య, వార్డు సభ్యులు దర్శనం విష్ణులు గ్రామ పంచాయతీ సిబ్బందితో ఓహెచ్‌ఆర్ ట్యాంక్‌ను క్లినింగ్ చేయించారు.



## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల పంపిణీ

**ప్రజాపక్షం/నకిరేకల్ :** పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు నకిరేకల్ పట్టణానికి చెందిన శ్రీ సాయి కృష్ణ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ పోరెండ్ల వెంకట్, సెక్రటరీ పోరెండ్ల శివ సహకారంతో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 150 మంది విద్యార్థినీ విద్యార్థులకు బుధవారం .పరీక్ష ప్యాడ్లు, స్కేల్లు, పెన్నులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం రాములు,లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రేపాల సతీష్,ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ ఝాన్సీ రాణి,వృద్ధాశ్రమం ట్రస్ట్ చైర్మన్ ఎన్.రామ్మోహన్‌రావు,క్లబ్ కార్యదర్శి సూర్యచంద్రరావు పాల్గొన్నారు.

## అభినందన కార్యక్రమం



**ప్రజాపక్షం/నందికొండ:** మున్సిపాలిటీ పరిధిలోని పైలాన్ కాలనీలో గల శ్రీవేమూరి అభిరామేశ్వరరావు ప్రభుత్వ మోడల్ ఉన్నత పాఠశాలలో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ ఛైర్మన్,పలు వార్డుల కౌన్సిలర్లకు బుధవారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ మానస సుమన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.శేష అధ్యక్షతన జరిగిన కార్యక్రమాంలో శ్రీనార్ల రామదాసు,ఎంఈఓ కె.శ్రీనివాస్,కౌన్సిలర్‌లు పయర్థ బాబురావు,జానకి,రమణ,వెనిషా రాజేష్,పి.నాగరాజు లను పాఠశాల తరఫున శాలువాలు,పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం



**ప్రజాపక్షం/నకిరేకల్ :** ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా ఉండాలని సర్పంచ్ పల్లెబోయిన లెనిన్ కుమార్,ఒగోడు ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ దివ్య పేర్కొన్నారు. బుధవారం మండలంలోని ఒగోడు గ్రామంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉచిత శిబిరంలో ప్రజలు అన్ని రకాల పరీక్షలు చేయించుకుని ఉచితంగా మందులు తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో హెచ్ఈఓ విశ్వనాథుల నరసింహ చారి,వైద్య సిబ్బంది పద్మ, శ్యాంసుందర్, రామకృష్ణ,రవి, తావూరియా,జయమ్మ,దుర్గ, ఆశాలు పాల్గొన్నారు.

## పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి

**ప్రజాపక్షం/నకిరేకల్:** ఉపాధి హామీ కూలీల పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేసి,పని కోరిన ప్రతి కూలీకి ఉపాధి కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బొజ్జ చిన్న వెంకులు డిమాండ్ చేశారు.బుధవారం మండలం మంగళపల్లి గ్రామంలోని ఉపాధి హామీ పనులను ఆ సంఘం ఆధ్వర్యంలో పరిశీలించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఆధారంగా ఉన్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని బలహీనపరచే విధానాలను కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తోందని విమర్శించారు. ఎండలు తీవ్రంగా ఉన్నందున కూలీలు వడదెబ్బకు గురికాకుండా పనిస్థలాల్లో కూలీలకు తాగునీరు,టెంట్, పనిముట్లు వంటి మౌలిక సౌకర్యాలు కల్పించాలని కోరారు.ఈకార్యక్రమంలో సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి లూర్దుమారయ్య,మాజీ ఎంపీపీ మర్రి వెంకటయ్య, మర్రి బక్కయ్య, వెంకటేశ్వర్లు, అంతటి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



## రూ.1000 కోట్ల బడ్జెట్ కేటాయించాలి

**ప్రజాపక్షం/నకిరేకల్:** వడ్డెర కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి రూ.1000 కోట్ల బడ్జెట్ కేటాయించాలని కోరుతూ ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లాలని ఆసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొడదల అంజయ్యఆధ్వర్యంలోనకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంనుకలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేసి తగిననిధులుకేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో కొడదల లింగయ్య,కొడదల నరసింహ,కొంచెం ఉపేందర్,కొడదల శ్రీను,శివరాత్రి హరీష్ పాల్గొన్నారు.

## స్పెషలిస్ట్ క్యాంపు

**ప్రజాపక్షం/గుండాల:** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నేడు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా స్పెషలిస్ట్ క్యాంపును నిర్వహించడం జరుగుతుందని మండల వైద్యాధికారి డా. ప్రవీణ్‌కుమార్ తెలిపారు. ఈ స్పెషలిస్టు క్యాంపులో స్త్రీ వైద్య నిపుణులు, చిన్న పిల్లల వైద్య నిపుణులు, కంటి వైద్య నిపుణులు, ఎముకల వైద్య నిపుణులు, దంత వైద్య నిపుణులు , జనరల్ ఫిజిషియన్ హాజరవుతున్న నేపథ్యంలో మండల ప్రజలు ఈ స్పెషలిస్ట్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** హుజూర్‌నగర్ మున్సిపల్ కార్యాలయ పరిధిలో 99 రోజుల ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బుధవారం మున్సిపల్ పరిధిలోని 5, 11, 19 వార్డులలో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు యరగాని సుష్మా, పులిచింతల వెంకటరెడ్డి, వల్లపుదాసు కృష్ణ, శానిటరీ ఇన్స్‌పెక్టర్ అశోక్, వార్డు ఆఫీసర్ ఆశోక్, గోపికృష్ణ, సత్యనారాయణ, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## చదువుతోనే భవిష్యత్తు



**ప్రజాపక్షం/నిడమనూరు:** విద్యార్థులు మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండి పుస్తకాలతో స్నేహం చేస్తేనే మంచి భవిష్యత్తు నిర్మించుకోవచ్చని అంగన్వాడీ సూపర్వైజర్ ఫరీదా బేగం సూచించారు.బుధవారం మండల పరిధిలోని నారమ్మగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కిశోర బాలికలతో నిర్వహించిన బేటి బచావోబేటి పడావో అవగాహన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్‌మాస్టర్ గోపి,అంగన్వాడీ టీచర్లు కుమారి,నిర్మల ,శైలజతో పాటు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

**ప్రజాపక్షం/వలిగొండ :** వలిగొండ పట్టణ కేంద్రంలో అయ్యప్ప కాలనీలో అనారోగ్యంతో పోతగాని భాగ్య బుధవారం ఉదయం మరణించారు. పోతగాని భాగ్య కుటుంబ సభ్యులకు స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి రూ.10,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వెంకట పాపిరెడ్డి, బత్తిని సహదేవ్ పాల్గొన్నారు.

## బాలరాజు కుటుంబాన్ని ఆదుకోవాలి




**ప్రజాపక్షం/రామన్నపేట :** చేనేత వృత్తిలో పూటగడవక అప్పులపాలై ఆత్మహత్య చేసుకున్న రామన్నపేట మండలం ఎల్లంకి గ్రామానికి చెందిన చేనేత కార్మికుడు మిర్యాల బాలరాజు కుటుంబాన్ని ప్రభుత్వం అన్నివిధాల ఆదుకోవాలని చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గుండు వెంకటనర్సు డిమాండ్ చేశారు. బుధవారం రామన్నపేట మండల కేంద్రంలో ఆయన పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ నూలు రంగుల ధరలుపెరిగి నేసిన బట్టలు అమ్మకాలులేక పొద్ధంత పనిచేసిన పూటగడవక అప్పులపాలై చేనేత కార్మికులు చేసుకుంటున్న ఆత్మహత్యలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే బాధ్యత వహించాలని అన్నారు. నూలు రంగులపైనే కాదు నేసిన బట్టలపై కూడ జిఎస్‌టి పేరుతో పన్నులు వేసి చేనేత పరిశ్రమను మోడీ ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేసిందని అన్నారు. మిర్యాల బాలరాజు కుటుంబాన్ని ఆదుకోవడంతో పాటు, చేనేత కార్మికుల ఆత్మహత్యలు పునరావృతం కాకుండా ప్రభుత్వాలు తగిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం జిల్లా నాయకులు ముషం సత్యనారాయణ, ముషం శ్రీనివాసు, ఎలగందుల అంబాదాసు, కూరపాటి బిక్షపతి, ముషం చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు చదువుతోపాటు రాజకీయ రంగాల్లో ముందుండాలి



**ప్రజాపక్షం/బీబీనగర్ :** మహిళలు చదువుతోపాటు రాజకీయ రంగాల్లో ముందుండాలని కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీపీ గోలి ప్రణీత పింగళి రెడ్డి అన్నారు. బుధవారం గూడూరు గ్రామంలో గ్రామపంచాయతీ సిబ్బంది నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని వివిధ శాఖల పనిచేస్తున్న మహిళా సోదరీమణులను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆశా వర్కర్లు గ్రామపంచాయతీ సిబ్బంది మహిళలకు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీబీనగర్ పట్టణ సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్, గూడూరు గ్రామ సర్పంచ్ బింగి అలివేలు మంగా శ్రీనివాస్, ఉపసర్పంచ్లు గోలి నర్సింహారెడ్డి, జానా సత్యనారాయణ పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాల నివారణ పట్ల అవగాహన



**ప్రజాపక్షం/రామన్నపేట :** గ్రామాలలో, ఇళ్ళలో ఆకస్మాత్తుగా సంభవించే అగ్ని ప్రమాదాల పట్ల విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని స్టేషన్ ఫైర్ ఆఫీసర్ బి.మధుసూదన్ రెడ్డి కోరారు. మండల కేంద్రంలోని క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో బుధవారం ఫైర్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అగ్ని ప్రమాదాల నివారణ చర్యల పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్ని ప్రమాదాలు సంభవించడానికి గల కారణాలను క్షుణ్ణంగా వివరించారు. ఆకస్మాత్తుగా ప్రమాదాలు సంభవిస్తే పాటించవలసిన చర్యలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో లీడింగ్ ఫైర్ ఫైటర్ డి.రామ నర్సయ్య, పాఠశాల కరెస్పాండెంట్ గంగుల నరేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ బి.యాదగిరి, డైరెక్టర్ జెవియన్ఎస్ మణి, ఫైర్ సిబ్బంది మీర్జా షఫీ బేగ్, మహేశ్వరం పాండు, డి.గోపాల్, బి.ఇంద్రయ్య, ఆర్.సురేష్, పాఠశాల ఉపాధ్యాయులు మురళి, రషీద్, మల్లేష్, శ్రీనివాస్, అలీమ్, మహాలక్ష్మి , లావణ్య పాల్గొన్నారు.

## వ్యాయామశాల ఏర్పాటు చేయాలి



**ప్రజాపక్షం/రామన్నపేట :** ఈనెల 16న సిపిఎం ఆధ్వర్యంలో జరుగుతున్న రామన్నపేట ఆసుపత్రి 100 పడకల స్థాయికి పెంచాలని చేసే ఆమరణ నిరాహార దీక్షలను జయప్రదం చేయాలని, అలాగే స్థానిక పాత నేతాజీ క్లబ్‌ను పునరుద్ధరించి ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని స్థానిక క్రిస్టియన్ కాలనీలో జరిగిన ఇంటింటి సిపిఎం కార్యక్రమంలో రామన్నపేట మండల కార్యవర్గ సభ్యులు, కందుల హనుమంతు పట్టణ కార్యదర్శి మునికుంట్ల లెనిన్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆసుపత్రి నిర్మించి నేటికీ 52 సంవత్సరాలు అయ్యి శిథిలావస్థకు చేరిందని, 22 మంది డాక్టర్లు ఉండాల్సిన చోట కేవలం ఇద్దరు ముగ్గురుతో కాలం వెళ్లబోస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యుడు గొరిగే సోములు, బావండ్లపల్లి బాలరాజు, బోళ్ళ వెంకన్న, పల్లె సత్యం, కడారి రాములు తదితరులు పాల్గొన్నారు.

## సమన్వయ కమిటీ జిల్లా అధ్యక్షుడిగా శ్రీనివాస్



**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** వినియోగదారుల సంఘాల సమన్వయ కమిటి సూర్యాపేట జిల్లా అధ్యక్షుడిగా చెరుకు శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో వినియోగదారుల సంఘాల సమావేశంలో నాయకులు సమన్వయ కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడితోపాటు ప్రధాన కార్యదర్శిగా షేక్ సైదా, ఉపాధ్యక్షులుగా మారబోయిన నరేష్ కుమార్, కోశాధికారిగా బూషిపల్లి కృష్ణారెడ్డి, కార్యవర్గ సభ్యులుగా పందిరి యల్లారెడ్డి, బయ్యారపు రవీందర్‌లను ఎన్నుకోగా కమిటి సభ్యులందరూ కలిసి గౌరవ అధ్యక్షులుగా కొల్లేటి రాములు, సలహాదారులుగా దేవులపల్లి ప్రేమ్‌సాగర్, ఆకునూరు పాండురంగారావులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను కమిటి సభ్యులు ఘనంగా సన్మానించారు.

## రైతులకు తలనొప్పిగా యూరియా

**ప్రజాపక్షం/చందంపేట;** నల్గొండ జిల్లా చందంపేట మండల రైతులు యూరియా కోసం అనేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితి నెలకొంది. ప్రతి నెల ఒక పద్ధతి ప్రకారంగా యూరియా పొందుతున్న తరుణంలో కొత్తగా యూరియా యాప్ ద్వారా రైతులకు తలనొప్పిగా మారింది. అసలు రైతులకు యూరియా బుక్ చేయడం అంటేనే రైతులకు తెలియని పరిస్థితి ఉందని, నెలకు ఒక సారి యాప్ మారడం వలన రైతుల ఇబ్బందులు ఎవరికి చెప్పాలో తెలియని పరిస్థితుల్లో ఉన్నారు. బంగారం దొరికినా యూరియా మాత్రం రైతులకు దొరకని పరిస్థితి కనబడుతుంది. ఫోన్ సిగ్నల్స్ సరిగ్గా అందక కొన్ని కిలోమీటర్ల నుండి మండల కేంద్రానికి వచ్చి యూరియా బుక్ చేసుకుందామనే లోపే యూరియా అయిపోయే పరిస్థితి నెలకొందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## పట్టపగలే వెలుగుతున్న వీధిలైట్లు

### ఆన్-ఆఫ్ స్విచ్‌లు లేక విద్యుత్ వృథా



**ప్రజాపక్షం/నకిరేకల్ :** నకిరేకల్ పట్టణంలోని పలు ప్రాంతాల్లో పట్టపగలే వీధి లైట్లు వెలుగుతున్న పరిస్థితి కనిపిస్తోంది.ముఖ్యంగా పన్నాలగూడెం ప్రాంతంలోని అయ్యప్పస్వామి గుడి పరిసరాలు,పెద్ద చెరువు కట్టపై పగటి సమయంలో కూడా వీధిలైట్లు వెలిగిపోతున్నాయి.విద్యుత్ స్తంభాలపై ఆన్‌ఆఫ్ స్విచ్‌లు ఏర్పాటు చేయకపోవడం వల్లే ఈ సమస్య నెలకొంటుందని స్థానికులు అంటున్నారు.ఎండాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో విద్యుత్ వినియోగం పెరిగే అవకాశం ఉన్నా పగటి సమయంలో లైట్లు ఆపకపోవడంతో కరెంటు వృథా అవుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి స్తంభాలపై ఆన్‌ఆఫ్ స్విచ్‌లు ఏర్పాటు చేసి పగటి సమయంలో వెలిగే వీధిలైట్లను నిలిపివేసి విద్యుత్ ఆదా చేసే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ



**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** కస్తూరి ఫౌండేషన్ సహకారంతో సంస్థాన్ నారాయణపురం మండలం గుడిమల్కాపురం గ్రామంలోని పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్షల సమయంలో ఉపయోగపడే విధంగా ఎగ్జామ్ ప్యాడ్స్ మరియు జాయింట్ రీబాక్సులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని సామాజిక సేవా భావంతో ఎప్పటికప్పుడు విద్యార్థులకు ప్రోత్సాహం అందిస్తున్న అంతటి ధనరాజ్ గౌడ్ చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు విద్యార్థులకు ఉపయోగపడే ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ కస్తూరి శ్రీ చరణ్‌కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిత్ర సేన రెడ్డి, వార్డు సభ్యులు నాగరాజు గౌడ్, వీరమల్ల కార్తీక్ గౌడ్, ఇద్దయ్య, సాహెబ్, శ్రీనివాస్, స్వామి పాల్గొన్నారు.

## ఘనంగా వీడ్కోలు సమావేశం

**ప్రజాపక్షం/రామన్నపేట :** రామన్నపేట మండలంలోని కక్కిరేణి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి విద్యార్థులు పదో తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చిల్లా మధుర వేణి సురేష్ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు పదో తరగతిలో 100 శాతం ఉత్తీర్ణత సాధించి తల్లిదండ్రులకు, ఊరుకు మంచి పేరు తీసుకురావాలని వారి ప్రోత్సాహకరంగా రూ.5000 అందజేస్తామని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు హనుమంత రావు మాట్లాడుతూ మంచి ర్యాంకులు సాధించిన విద్యార్థులకు మొదటి బహుమతి రూ.10000, ద్వితీయ బహుమతి రూ.5000 ఇవ్వడం జరుగుతుందని పాఠశాల ఉపాధ్యాయులు శేఖర్ రెడ్డి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ నడిగోటి పాండు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.ఉపేందర్ జీ, గ్రామ పంచాయితీ కార్యదర్శి ఉమా శంకర్ పాల్గొన్నారు.





## పరీక్ష పాడ్స్, స్టేషనరీ పంపిణీ

**ప్రజాపక్షం/తుర్కపల్లి** : మండలం వాసాలమర్రి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు కనక నాగరాజు పరీక్ష ప్యాడ్లు, స్టేషనరీని అందజేశారు. విద్యార్థులు మంచి చదువు కొని 100 శాతం ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు గ్రామానికి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు బాలమని, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పలుగుల శిరీష, దుడక కరుణాకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వపరిపాలన దినోత్సవం



**ప్రజాపక్షం /రామన్నపేట** : రామన్నపేట మండల పరిధిలోని కొమ్మాయిగూడెం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులుగా ఎర్ర జ్యోతిబస్ జిల్లా విద్యాశాఖ అధికారిగా బుర్ర భరత్ ఎంఈఓగా సనావర్ మరియు జిల్లా కలెక్టర్‌గా బాతుక మల్లేష్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళీధర్, సఫియా బేగం, కోట విజయ వెంకన్న, మందడి శ్రీనివాస్ రెడ్డి, బండ బాలరాజ్, గడ్డం శ్రీనివాస్, శ్రీనివాసాచారి, సమ్రీన్ తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల ఆశయ సాధనకు కృషి

**ప్రజాపక్షం/నూతనకల్** ః మండలంలోని చిల్పకుంట్ల గ్రామంలో బుధవారం తొట్ల మల్సూర్ 26వ వర్ధంతి సందర్భంగా స్తూపం వద్ద చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు కొలిశెట్టి యాదగిరి రావు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, కల్లుగీత కార్మిక సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కామ్రేడ్ తొట్ల మల్సూర్ చేసిన పోరాటాలను, త్యాగాలను గుర్తు చేసుకున్నారు. ఎర్రబాడు దొరలతో ఎనలేని పోరాటం చేశాడన్నారు. నాయకులు కందాల శంకర్ రెడ్డి, సామ సురేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి క్షేత్రస్థాయి పర్యటనలు




**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్** ః ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని త్వరితగతిన పరిష్కరించేందుకు మున్సిపల్ యంత్రాంగం కృషి చేస్తోందని మున్సిపల్ కమీషనర్ హనుమంత రెడ్డి తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పట్టణంలోని 15, 17, 27, 28, 31, 36, 46, 47 వార్డుల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో తాగునీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ, మురికి కాలువల పరిస్థితి, రహదారుల సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు, సిబ్బంది, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజా భాగస్వామ్యంతోనే గ్రామాల అభివృద్ధి



**ప్రజాపక్షం/మోటకొండూరు** : ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని హౌసింగ్ పీడీ శ్రీరాములు మోటకొండూరు ఎంపీడీవో ఇందిరలు తెలిపారు. బుధవారం మండల పరిధిలోని, అరిగెడెం గ్రామంలోని డబుల్ బెడ్ రూమ్‌ల కాలనీలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య, అభివృద్ధి కార్యక్రమాలు, శానిటేషన్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజాపాలన లక్ష్యానికి అనుగుణంగా ప్రతి వీధిలో పారిశుద్ధ్యం పనులు నిరంతరం జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గ్రామస్తులు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఆర్ డబ్ల్యూఎస్ మహేష్, హౌసింగ్ ఏఈ కళ్యాణ్, ఫీల్డ్ అసిస్టెంట్, పంచాయతీ కార్యదర్శి, జామ్లా నాయక్, ఆరెగూడెం సర్పంచ్ పేరబోయిన దివ్య, మకర జ్యోతి కార్తీక్, వార్డు సభ్యులు, గ్రా మపంచాయతీ సిబ్బంది లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ ఎన్నిక



**ప్రజాపక్షం /రామన్నపేట** : జనంపెల్లి గ్రామంలో మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య ఆదేశాను సారం టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ సమావేశం నిర్వహించి నూతన కమిటీని ఎన్నుకున్నారు. కమిటీని ఉద్దేశించి మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ నూతన గ్రామ శాఖ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడాలని, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న దోపిడిని ప్రజలకు తెలియజేయాలని ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా మోసం చేయడాని ప్రజలకు వివరించాలని 6 గ్యారంటీలు ప్రజలకు అమలు చేస్తామని చెప్పి 420 హామీలు ఇచ్చి ఏ ఒక్కటి నెరవేర్చకుండా మోసం చేయడాన్ని ప్రజలకు వివరించాలని తెలియజేశారు. గ్రామశాఖ అధ్యక్షునిగా నక్క నరేందర్, ఉపాధ్యక్షులుగా బీరం రాజిరెడ్డి, గట్టు రాములు, ప్రధాన కార్యదర్శిగా సంఫీు ఐలయ్య, కార్యదర్శిగా ఎర్ర బోయిన సత్తయ్య, కోశాధికారిగా

# పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు



ఫోటోరైటప్ః 11srpt12

ప్రజాపక్షం/పెన్‌పహాడ్ ః మండలంలోని మొరస కుంట తండ గ్రామ పంచాయితీలో పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం బుధవారం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ భూక్య లింగమ్మ హుస్సేన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పశువులకు టీకాలు వేసే ప్రక్రియను ప్రారంభించి మాట్లాడారు. వాతావరణ మార్పుల నేపథ్యంలో పశువులకు సోకే గాలికుంటు వ్యాధిపట్ల పాడి రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఈ టీకా సౌకర్యాన్ని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పశువైద్యాధికారి వెంకన్న మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి సోకితే పశువులు నీరసించి పాల దిగుబడి తగ్గిపోతుందని, ముందస్తు టీకాలు వేయించడం ద్వారా ఈ ప్రమాదాన్ని అరికట్టవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ పాలకవర్గ సభ్యులు భూక్య నరేష్, భూక్య సురేష్, నునావత్ లక్ష్మి , బానోత్ నవ్య తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపిపిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గొంగిడి



**ప్రజాపక్షం/తుర్కపల్లి** : తుర్కపల్లి మండల మాజీ ఎంపిపి భూక్య సుశీల తండ్రి మరణించగా వారి పార్థివదేహాన్ని సందర్శించిన మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు నరేందర్ రెడ్డి, శాగర్ల పరమేష్ యాదవ్, మాజీ సర్పంచ్ నాంసాని సత్యనారాయణ, పలుగుల నవీన్ కుమార్, గిద్దె కరుణాకర్, మేకల బాలకృష్ణ, గుంటి శ్రీశైలం, చెక్కల మల్లేష్, యాదగిరి, బిల్యతండా సర్పంచ్ మోతీరం నాయక్, ఇస్మాయిల్, భాస్కర్ లచ్చిరాం నాయక్ పాల్గొన్నారు.

# విద్యార్థులు నిర్భయంగా పరీక్షలు రాయాలి



**ప్రజాపక్షం/బీబీనగర్** ః మార్చి 14 నుండి జరిగే పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు ఎలాంటి భయభక్తులు లేకుండా బాగా చదివి నిర్భయంగా పరీక్షలు రాసి ఫలితాలు సాధించాలని గ్రామ సర్పంచ్ నరేష్ అన్నారు. బుధవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన పదవ తరగతి విద్యార్థుల ఫేర్వెల్ పార్టీలో సర్పంచ్ పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు కష్టపడి పరీక్షలు రాసి పాఠశాలకు తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తేవాలని కోరారు. అనంతరం 14 మంది విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోమయ్య గౌడ్, పంచాయతీ కార్యదర్శి శైలజ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ ఫిరాయింపులో స్పీకర్ వాఖ్యలు రాజ్యాంగ విరుద్ధం

**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం** ః లంగాణ రాష్ట్రంలో ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరికి అసెంబ్లీ స్పీకర్ జి.ప్రసాద్ రావు క్లీన్ చిట్ ఇవ్వడం రాజ్యాంగాన్ని గౌరవ పరచడమేనని, ప్రజాస్వామ్య ప్రతిష్టలను దిగజార్చడమేనని తెలంగాణ బారాస నాయకుడు సుర్వి యాదయ్య గౌడ్ విమర్శించారు. తప్పుడు నిర్ణయాలతో దానం నాగేందర్ బిఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఉంటూ కాంగ్రెస్ బీఫామ్ పై ఎంపీగా పోటీ చేసిన ఆధారాలు అధికారికంగా సాక్షాలతో సహా ఉన్నప్పటికీ ప్రజాస్వామ్యాన్ని కించపరిచినట్టే అవుతుందని అన్నారు. కడియం శ్రీహరి తన కూతురు కాంగ్రెస్ ఎంపీగా ఎన్నికల పోటీచేసినప్పుడు కాంగ్రెస్ కండువా వేసుకుని ఎన్నికల ప్రచారం చేసిన విషయాన్ని కూడా సాక్షాదారాలతో నిరూపించిన కానీ కళ్ళు లేని కబోదిలా స్పీకర్ వివరించారని తీవ్రంగా విమర్శించారు.

## ముగిసిన రామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు



**ప్రజాపక్షం/చింతపల్లి:** మండల పరిధిలోని తీదేడు గ్రామంలో గత వారం రోజుల నుండి కొనసాగిన భవానీ రామలింగేశ్వర స్వామి బ్రహోత్సవాలు బుధవారం రోజున ఘనంగా ముగిసాయని గ్రామ సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్‌రెడ్డి తెలిపారు. భవానీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వాహకులు ఐదు వందలు కొట్టు తులం బంగారం పట్టు డ్రాలో కలగొని అంకులమ్మ చిన్న మల్లయ్య విజేతకు సర్పంచ్ చేతుల మీదుగా తులం బంగారం అందించారు. బ్రహ్మోత్సవాలను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి సర్పంచ్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇదబోయిన వెంకటయ్యయాదవ్ , పాలక వర్గం, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తాగునీరు కలుషితం కావొద్దు



**ప్రజాపక్షం/పెన్‌పహాడ్** ః తాగునీరు కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సర్పంచ్ వగ్గు రవి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా పెన్‌పహాడ్ మండల కేంద్రంలో పారిశుధ్య పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. బుధవారం స్థానిక ఎస్‌సి కాలనీలో సర్పంచ్ వగ్గు రవి అధికారులతో కలిసి విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలోని వాటర్ ట్యాంక్ లోపలి భాగాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం కాలనీలో గుట్టలుగా పేరుకు పోయిన చెత్తాచెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలను పరిశీలించి, వాటిని వెంటనే తొలగించాలని సిబ్బందిని ఆదేశించారు. గ్రామ స్వచ్ఛతే లక్ష్యంగా ఈ 99 రోజుల ప్రణాళికను విజయవంతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి నాగరాజు, గ్రామ పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

## తృటిలో తప్పిన ప్రమాదం



**ప్రజాపక్షం/త్రిపురారం:** మండల కేంద్రంలోని ప్రధాన సెంటర్ నుంచి అడవిదేవలపల్లి రోడ్డులో బెజ్జికల్ మూలమలుపు వరద భారీ ప్రమాదం తప్పింది. హాలియా నుంచి డీసీఎం లో మంచి నూనె డబ్బాలు త్రిపురారం కిరాణా షాపుల్లో దిగుమతి చేసుకున్నారు. ఈ క్రమంలో డీసీఎం వ్యాన్ తిరిగి మిర్యాలగూడ వెళ్లడానికి బెజ్జికల్ మూలమలుపు తిరిగే సమయంలో ఈ ప్రాంతంలో డివైడర్ ఎత్తుగా ఉండటం వలన ఒక్కసారిగా డీసీఎం వ్యానుపైకి లేచి అందులో ఉన్న నూనె డబ్బాలు పడిపోయాయి. ఆ సమయంలో ద్విచక్ర వాహనదారులకు పెను ప్రమాదంతప్పింది. పక్కనే నివాస స్థలాలు ఉండడంతో గ్రామస్తులు భయాందోళనకు గురయ్యారు. ఈ మూల మలుపు వద్ద పలు ప్రమాదాలు సంభవించినప్పటికీ అధికారులు ప్రజాప్రతినిధులు పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.